ఎడిటర్ :
మంచె శరత్ చంద్ర
సంపుటి : 13
సంచిక : 252
పేజీలు : 5 వెల రూ. 2/-
బుధవారం
31 డిసెంబర్ 2025
PUBLISHED FROM :
HYDERABAD

AM న్యూస్
ప్రతిదినం ప్రత్యేకం
www.amnews7.com


## విజయవాడ రహదారిపై కన్నేయండి

- సంక్రాంతికి రద్దీ లేకుండా ప్లాన్ చేయండి
- అధికారులకు మంత్రి కోమటిరెడ్డి సూచన




## తిరుమలలో వైకుంఠ ఏకాదశి సందడి

- అర్ధరాత్రి నుంచే ప్రత్యేక దర్శనాలు
- భారీగా తరలివచ్చిన ప్రముఖులు
- సిఎం రేవంత్ రెడ్డి, కేంద్ర, రాష్ట్ర మంత్రుల దర్శనం
- కుటుంబ సమేతంగా తిరుమలకు రేవంత్ రెడ్డి
- శ్రీవారిని దర్శించుకున్న తెలంగాణ సిఎం




# ప్రణాళికాబద్దంగా నగరాభివృద్ది

- చెత్త, కాలుష్య నివారణ అతిపెద్ద టాస్క్
- చెత్త ఏరివేతకు వారినికి మూడ్రోజులు స్పెషల్ డ్రైవ్
- ప్లాస్టిక రహిత నగరంగా తీర్చిదిద్దేలా ప్రణాళికలు
- నాలాలు, చెరువుల ఆక్రమణలు కాకుండా చూడాలి
- జనవరి నుంచి నాలాల పూడికతీత పనులు
- గుడ్ గవర్నెన్స్ నుంచి స్మార్ట్‌కు మారాలి
- జోనల్ కమిషనర్లకు

సిఎం రేవంత్ రెడ్డి దిశా నిర్దేశం..



**ఏఎం న్యూస్, హైదరాబాద్, డిసెంబరు 30 :** ఓఆర్ఆర్ లోపల ప్రాంతాన్ని ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేయాలని జీహెచ్ఎంసీ కొత్త జోనల్ కమిషనర్లకు సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. కొత్త జోనల్ కమిషనర్లతో సమావేశమైన సీఎం.. వచ్చే ఐదేళ్లకు యాక్షన్ ప్లాన్ రూపొందించుకుని పనిచేయాలని దిశానిర్దేశం చేశారు. మంగళవారం కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, అర్బన్ డెవలమెంట్ విభాగం అధికారులతో సీఎం రేవంత్‌రెడ్డి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షకు సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, స్పెషల్ చీఫ్ సెక్రటరీ జయేశ్‌రంజన్, ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఈ సమీక్షలో కొత్త జోనల్ కమిషనర్లకు ముఖ్యమంత్రి దిశా నిర్దేశర చేశారు. క్యూర్ పరిధిలో సిటీని 12 జోన్లు, 60 సర్కిళ్లు, 300 వార్డులుగా చేశాం. కోర్ అర్బన్ రీజియన్‌ను ప్రక్షాళన చేయాలని నిర్ణయించాం. జోనల్ కమిషనర్లు ప్రతిరోజు ఫీల్డ్‌లో ఉండాల్సిందే. జోన్ల వారీగా సమస్యలు పరిష్కరించే బాధ్యత కమిషనర్లదే అని స్పష్టం చేశారు. నగరంలో అత్యంత సంక్లిష్టమైన సమస్య చెత్త నిర్వహణ. నెలకు 3 రోజులు పారిశుద్ధ్య పనుల ప్రత్యేక డ్రైవ్ మిగతా 2లో..

## బంగ్లా చొరబాట్లను ప్రోత్సహిస్తున్న మమత

- కంచె వేయకుండా మోకాలడ్డిన బెంగాల్ సిఎం
- ఘాటు విమర్శలు చేసిన కేంద్రహోంమంత్రి అమిత్ షా




## కెసిఆర్ అసెంబ్లీ చర్చకు వస్తారా?

- పాలమూరు-రంగారెడ్డిపై మాట్లాడుతారా
- రాజకీయ వర్గాల్లో సర్వత్రా ఇదే చర్చ
- 2న తిరిగి ప్రారంభం కానున్న అసెంబ్లీ




## బంగ్లా మాజీ ప్రధాని ఖలీదా జియా మృతి

కొన్ని రోజులుగా అస్వస్థతో ఆస్పత్రిలో చికిత్స
ఖలీదా మృతికి మోడీ సంతాపం
నేడు అంత్యక్రియలకు జై శంకర్ హాజరు




# తెలంగాణలో అదుపులో శాంతిభద్రతలు

- క్రైమ్ రేటును బాగా తగ్గించగలిగాం
- పంచాయితీ ఎన్నికలను నిష్పక్షపాతంగా నిర్వహించాం
- ఫ్యూచర్ సిటీలో సమర్థంగా గ్లోబల్ సమ్మిట్ నిర్వహణ
- మిస్ వరల్డ్ ఈవెంట్ కూడా సజావుగా నిర్వహించగలిగాం
- మహిళల రక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకున్నాం
- 2025 వార్షిక నివేదిక విడుదల చేసిన డిజిపి శివధర్ రెడ్డి..



**ఏఎం న్యూస్, హైదరాబాద్,డిసెంబర్ 30:** తెలంగాణ రాష్ట్రంలో శాంతి భద్రతలు అదుపులోనే ఉన్నాయని డీజీపీ శివధర్ రెడ్డి తెలిపారు. ఇటీవలి మూడు విడతల్లో జరిగిన పంచాయితీ ఎన్నికల్లో కూడా శాంతి భద్రతలు కాపాడి నిష్పక్షపాతంగా ఎన్నికలు జరిగేలా చూశామని డీజీపీ అన్నారు. మంగళవారం నాడు 2025 వార్షిక నివేదికను డీజీపీ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ ఏడాది పండుగల బందోబస్తు పటిష్టంగా చేశామన్నారు. ఫ్యూచర్ సిటీలో జరిగిన గ్లోబల్ సమ్మిట్ విజయవంతంగా భద్రతాపరమైన చర్యలు తీసుకున్నామని తెలిపారు. మిస్ వరల్డ్ ఈవెంట్ కూడా దిగ్విజయంగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా జరుపుకున్నామని చెప్పారు. గ్రామపంచాయతీ ఎన్నికలు సక్రమంగా నిర్వహించడంలో పోలీసులు సమర్థంగా పనిచేశారని అన్నారు. తెలంగాణలో మహిళా పోలీసుల అధికారులు బాగా పనిచేస్తున్నారని కొనియాడారు. సీఐడీ చీఫ్, ఏసీబీ డీజీ చారు సిన్హా , తెలంగాణ పోలీస్ అకాడమీ డైరెక్టర్ అభిలాష బిస్త్, సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరెక్టర్గా శికా గోయల్, ఎస్ఐబీ ఐజీ సుమతి ఉన్నారన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వం మహిళలకు ఎంతో ప్రాధాన్యత ఇస్తుందని స్పష్టం చేశారు. ప్రతి పోలీస్ స్టేషన్లో క్యూఆర్ కోడ్ పెట్టడం జరిగిందని, ఫీడ్ బ్యాక్ కోసం ఈ ఏడాది ఏర్పాటు చేసినట్లు తెలిపారు. దేశంలో 41 శాతం సైబర్ నేరాలు పెరిగితే.. తెలంగాణలో 3 శాతం సైబర్ నేరాలు తగ్గాయన్నారు. తెలంగాణలో గత ఏడాదితో పోలిస్తే 2.33శాతం క్రైమ్ రేట్ తగ్గిందని వివరించారు. ఈ ఏడాది 2.28 లక్షలు కేసులు నమోదు అయ్యాయని తెలిపారు. రాష్ట్రంలో 4 కేసులో మరణ శిక్షలు ఖరారు అయ్యాయని.. 216 కేసుల్లో 320 మందికి యావజ్జీవ కారాగార శిక్ష పండిందని తెలిపారు. ఫోక్సో కేసుల్లో మిగతా 2లో..

## జలదోపిడీ జరుగుతున్న చలనం రాదా..?

బనకచర్లపై ఫైల్లు
కదులుతుంటే ఏం చేస్తున్నారు
బిఆర్ఎస్ నేత హరీష్ రావు విమర్శలు



# ప్రణాళికాబద్ధంగా నగరాభివృద్ధి

(మొదటిపేజీ తరువాయి)
నిర్వహించాలి. నగరగంలో ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా నిషేధించేలా చర్యలు చేపట్టాలి. క్యూర్ పరిధిలో డీజీల్ బస్సులు, ఆటోల స్థానంలో విద్యుత్ వాహనాలు తీసుకురావాలి. చెరువులు, నాలాలను ఆక్రమణల నుంచి కాపాడుకోవాలి. గుడ్ గవర్నెన్స్ నుంచి స్మార్ట్ గవర్నరెన్స్‌కు మారాలి. జనవరి నుంచి నాలాల పూడికతీత పనులు చేపట్టాలి. హైడ్రా, జీహెచ్ఎంసీ, వాటర్ వర్క్స్ విభాగాలు బాధ్యత తీసుకోవాలని సిఎం రేవంత్ ఆదేశించారు. మంచి ఫలితాలు రాబట్టాలంటే ..జోనల్ కమిషనర్లు ప్రతీ రోజు ఫీల్డ్‌లో ఉండాల్సిందేనని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. అవుటర్ రింగ్ రోడ్డు లోపల ఉన్న కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీ ఏరియాను ప్రణాళిక బద్ధంగా అభివృద్ధి చేయాలని తమ ప్రభుత్వం నిర్ణయించిందని పేర్కొన్నారు. రాష్ట్రాన్ని ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేసుకోవాలనే తెలంగాణ రైజింగ్ - 2047 విజన్ డాక్యుమెంట్‌ను విడుదల చేసుకున్నామని వ్యాఖ్యానించారు. క్యూర్ పరిధిలోని సిటీని 12 జోన్లు, 60 సర్కిళ్లు, 300 వార్డులుగా పునర్వ్యవస్థీకరించామని చెప్పుకొచ్చారు. పరిపాలనను పట్టాలెక్కించాలనేదే తమ ఆలోచన అని తెలిపారు. హైదరాబాద్ నగరంలో అత్యంత సంక్లిష్టమైన సమస్య చెత్త నిర్వహణ అని వివరించారు. కోర్ అర్బన్ రీజియన్‌ను ప్రక్షాళన చేయాలని తమ ప్రభుత్వం నిర్ణయించిందని పేర్కొన్నారు. జోన్‌ల వారీగా సంబంధిత సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత జోనల్ కమిషనర్‌లదేనని స్పష్టం చేశారు. సిటీలో కాలుష్య నియంత్రణకు అవసరమైన పూర్తిస్థాయి ప్రక్షాళన తీసుకుంటున్నామని వెల్లడించారు సీఎం రేవంత్‌రెడ్డి. చెరువులు, నాలాలు, చెత్త డంపింగ్ ఏరియాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. నెలకు మూడు రోజులు శానిటేషన్‌పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని దిశానిర్దేశంచేశారు. రోడ్లపై ఎక్కడా చెత్త కనిపించడానికి వీల్లేదని ఆదేశాలు జారీ చేశారు. అలాగే, రోడ్లపై గుంతలు కనిపించొద్దని సూచించారు. జనన, మరణ ధ్రువీకరణ, ట్రేడ్ లైసెన్సులు, ఇతర ధ్రువపత్రాల జారీకి టెక్నాలజీని ఉపయోగించుకోవాలని సూచించారు. ఆన్‌లైన్ టెక్నాలజీని ఉపయోగించి ప్రజలకు పారదర్శక సేవలు అందించాలని మార్గనిర్దేశం చేశారు. కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్, అపార్ట్‌మెంట్ అసోసియేషన్ లతో కమ్యూనికేషన్ ఉండేలా చూసుకోవాలని సూచించారు సీఎం రేవంత్‌రెడ్డి. హైడ్రా, జీహెచ్ఎంసీ, వాటర్‌వర్క్స్ విభాగాలు నాలాల పూడిక తీత పనులు జనవరి నుంచి ప్రారంభించాలని నిర్దేశించారు. నగరంలో వీధి దీపాలు సరిపడా ఉండేలా చూసుకోవాలని సూచించారు. క్యూర్ ఏరియాలో ఆయా విభాగాల అధికారులను సమన్వయం చేసే బాధ్యత స్పెషల్ సీఎస్ చూసుకుంటారని పేర్కొన్నారు. దోమల నివారణ, అంటువ్యాధులు ప్రబలకుండా జోనల్ కమిషనర్ ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రతీ పది రోజులకోసారి గార్బేజ్ క్లియరెన్స్ డ్రైవ్ నిర్వహించాలని సూచించారు. ఎక్కడ సమస్య తలెత్తినా పరిష్కరించేందుకు టోల్ ఫ్రీ నంబర్‌కు వీలైనంత స్పీడ్‌గా రెస్పాన్స్ అవ్వాలని మార్గనిర్దేశర చేశారు. ఈ నేపథ్యంలో వచ్చే ఐదేళ్లకు యాక్షన్ ఎలాన్ రూపొందించుకోవాలని సూచించారు. అధికారులు అందరూ కలిసి పనిచేస్తేనే నగరం భవిష్యత్ బాగుంటుందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

# బంగ్లా మాజీ ప్రధాని ఖలీదా జియా మృతి

**ఢాకా,డిసెంబరు 30 :**
బంగ్లాదేశ్ మాజీ ప్రధాని, బీఎన్‌పీ అధినేత్రి ఖలీదా జియా(80) కన్నుమూశారు. గుండె, ఊపిరితిత్తుల్లో ఇన్ఫెక్షన్ సోకడంతో నవంబర్ 23న ఢాకాలోని ఎవర్ కేర్ ఆస్పత్రిలో చేరారు. ఆమెకు న్యుమోనియా సోకినట్లు డాక్టర్లు నిర్ధరించారు. ఆ తర్వాత వేగంగా ఆమె ఆరోగ్యం క్షీణించింది. గుండె, కిడ్నీ, లివర్, డయాబెటిస్, ఊపిరితిత్తులు తదితర ఆరోగ్య సమస్యలు తీవ్రమయ్యాయి. దీంతో మంగళవారం ఉదయం 6 గంటలకు ఫజ్రు ప్రార్థనల తర్వాత ఆమె తుదిశ్వాస విడిచారు. ఖలీదా జియా బంగ్లాదేశ్ రాజకీయాలపై బలమైన ముద్ర వేశారు. ఆమె 1991 - 1996, 2001 - 2006 మధ్య పదేళ్లపాటు ప్రధానిగా పని చేశారు. బంగ్లాదేశ్‌లో కేర్ టేకర్ గవర్నమెంట్ వ్యవస్థను ఆమె తొలుత ప్రవేశపెట్టారు. అవినీతి కేసులో 2018 నుంచి 2020 వరకు జైల్లో గడిపారు. ఇటీవల ఆమె కుమారుడు తారిక్ రెహమాన్ 17 ఏళ్ల తర్వాత బంగ్లాదేశ్‌లో అడుగుపెట్టారు. మరో కుమారుడు అరాఫత్ రెహమాన్ కోకో కొన్నేళ్ల క్రితం మలేసియాలో కన్నుమూశారు. 1945లో వ్యాపారవేత్త సికందర్ కుటుంబంలో జన్మించిన ఖలీదాజియా.. 1960లో జియావుర్ రెహమాన్‌ను వివాహం చేసుకొన్నారు. బంగ్లా విమోచన యుద్ధంలో జియావుర్ పాక్‌పై తిరుగుబాటు చేసి యుద్ధంలో పాల్గొన్నారు. 1981లో ఆయన హత్య తర్వాత బీఎన్‌పీలో నాయకత్వ సంక్షోభం ఏర్పడింది. దీంతో ఖలిదా జియా పార్టీ పగ్గాలు చేపట్టారు. ఆ తర్వాత పదేళ్లకు తొలిసారి ప్రధానిగా బాధ్యతలు స్వీకరించారు. బంగ్లాదేశ్ మాజీ ప్రధాని, బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ చైర్‌పర్సన్ బేగం ఖలీదా జియా అంత్యక్రియలకు భారత ప్రభుత్వం తరపున కేంద్ర విదేశాంగ శాఖ మంత్రి డాక్టర్ ఎస్.జైశంకర్ హాజరవుతున్నారు. ఇందుకోసం బుధవారంనాడు ఆయన ఢాకా బయలుదేరి వెళు_న్నారు. ఇటీవల కాలంలో భారత్-బంగ్లాదేశ్ మధ్య సంబంధాలు క్షీణించిన తరుణంలో జైశంకర్ ఢాకా పర్యటన ప్రాధాన్యత సంతరించుకుంది. బేగం ఖలీదా జియా (80) సుదీర్ఘ అస్వస్థతతో మంగళవారం ఉదయం 6 గంటలకు ఢాకా అపోలో ఆసుపత్రిలో తుదిశ్వాస విడిచారు.

గుండె, ఊపిరితిత్తుల ఇన్‌ఫెక్షన్‌తో నవంబర్ 23న ఆసుపత్రిలో చేరిన ఆమె 36 రోజులుగా చికిత్స పొందుతున్నారు. దేశ తొలి మహిళా ప్రధానిగా బంగ్లాదేశ్ అభివృద్ధి, భారత్‌తో సత్సంబంధాలకు జియా విశేష కృషి చేశారు. బేగం ఖలీదా జియా మృతికి భారత ప్రధాని నరేంద్ర మోదీ సంతాపం వ్యక్తం చేశారు. భారత్-బంగ్లా సంబంధాల బలోపేతానికి బేగం ఖలీదా జియా చేసిన కృషిని ప్రశంసించారు. ఆమె కుటుంబానికి, బంగ్లా ప్రజలకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. 2015లో ఢాకాలో ఆమెతో ఒక సమావేశంలో పాల్గొన్నానని, ఆమె గొప్ప దార్శనికురాలని గుర్తుచేసుకున్నారు. ఆమె ఆత్మకు శాంతి, కుటుంబ సభ్యులకు మనోస్థైర్యం కలగాలని కోరుకుంటున్నట్టు తెలిపారు.

# తిరుమలలో వైకుంఠ ఏకాదశి సందడి



**ఏఎం న్యూస్, తిరుమల :**
తెలుగు రాష్ట్రాల్లో ముక్కోటి ఏకాదశి సందడి నెలకొంది. పలు దేవాలయాల్లో ఉత్తరద్వారాలు తెరుచుకోవడంతో తెల్లవారుజాము నుంచే భక్తులు ఆలయాలకు పోటెత్తారు. గోవింద నామస్మరణతో ఆలయాలు మార్మోగాయి. తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో అర్ధరాత్రి 12:05 గంటలకు వైకుంఠ ద్వారాలు తెరుచుకున్నాయి. ఇప్పటికే శ్రీవారి కొండకు తరలివచ్చిన భక్తులు ఉత్తర ద్వారం గుండా స్వామి వారిని దర్శించుకున్నారు. వైకుంఠ ఏకాదశి సందర్భంగా తిరుమలకు ప్రముఖుల తాకిడి ఎక్కువగా ఉంది. తెలుగు రాష్ట్రాల్లోని రాజకీయ, సినీ ప్రముఖులు ఉత్తర ద్వారం గుండా ఆ గోవిందుడిని దర్శించుకున్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కుటుంబ సమేతంగా శ్రీవారిని దర్శించుకున్నారు. అలాగే కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు శ్రీవారిని దర్శించుకున్నారు. అనేక మంది రాజకీయ, సినీ ప్రముఖులు తెల్లవారుజామునే ఉత్తర ద్వారం గుండా శ్రీనివాసుడి దర్శనం చేసుకున్నారు.ఏపీ అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు, ఏపీ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ రఘురాం కృష్ణంరాజు, మంత్రులు నిమ్మల రామానాయుడు, అచ్చెన్నాయుడు, పయ్యావుల కేశవ్, కొండపల్లి శ్రీనివాస్, అనగాని సత్య ప్రసాద్, కొల్లు రవీంద్ర, సవిత, తెలంగాణ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, మెగాస్టార్ చిరంజీవి సతీమణి సురేఖ, బాలకృష్ణ సతీమణి వసుంధర, నటులు రాజేంద్ర ప్రసాద్, నారా రోహిత్, శివాజీ, హీరోయిన్ శ్రీలీల, నటి హేమ, నిర్మాతలు డి.వి.వి దానయ్య, బండ్ల గణెళిష్, ఇండియన్ క్రికెటర్ తిలక్ వర్మ, సూర్య కుమార్ యాదవ్, చాముండేశ్వరి నాథ్, ఎమ్మెల్సీలు పోచంపల్లి శ్రీనివాస్, కళ్యాణి, దువ్వాడ శ్రీనివాస్, మాధురి, మాజీ మంత్రులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, రోజా, ఎంపీలు మిథున్ రెడ్డి, డీకే అరుణ, ఎమ్మెల్యేలు రాజాసింగ్, మల్లారెడ్డి, రాజ్యసభ మాజీ సభ్యుడు సంతోష్ తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రముఖ పుణ్యక్షేత్రం తిరుమలను సందర్శించారు. మంగళవారం ముక్కోటి ఏకాదశి సందర్భంగా శ్రీవారిని రేవంత్ రెడ్డి కుటుంబసమేతంగా దర్శించుకున్నారు. దేవాలయ అధికారులు రేవంత్ కుటుంబసభ్యులకు ఆలయ మర్యాదలతో ఘనస్వాగతం పలికారు. స్వామివారిని దర్శించుకున్న రేవంత్ కుటుంబం ప్రత్యేక పూజలు నిర్వహించారు. భార్య, బిడ్డా అల్లుడు, మనవడితో కలసి ఆయన తిరుమల శ్రీవారిని దర్శించుకున్నరు. అనంతరం వారికి పూజారులు శ్రీనివాసుడి తీర్థప్రసాదాలు అందజేశారు. మరోవైపు సాధారణ భక్తులు తిరుమలకు పోటెత్తారు. ఏకాదశి సందర్భంగా ద్వార దర్శనం కోసం భారీగా తిరుమలకు చేరుకున్నారు. తండోపతండాలుగా వస్తున్న భక్తులతో తిరుమల ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. భక్తుల తాకిడికి తగినట్లుగానే అధికారులు భారీ ఏర్పాట్లు చేశారు. భక్తులను ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సకల సౌకర్యాలూ కల్పించారు. పోలీసులు సైతం పటిష్ట బందోబస్తు నిర్వహించారు.



# కెసిఆర్ అసెంబ్లీ చర్చకు వస్తారా?

**ఏఎం న్యూస్, హైదరాబాద్,డిసెంబరు 30 :**
కెసిఆర్ తొలిరోజు అసెంబ్లీకి వచ్చారు. మళ్లీ వస్తారా అని అందరి అభిప్రాయంగా ఉంది. అసెంబ్లీలో ఆయన మాట్లాడితే చూడాలని కూడా చాలాంది అభిప్రాయంగా ఉంది. కెసిఆర్ మీడియా ముందుకన్నా, అసెంబ్లీలో తన వాణి వినిపించి ఆరోపణలకు సమాధానం చెప్పాలని కోరుకుంటున్నారు. 2న తిరిగి అసెంబ్లీ సమావేశం కానుంది. అయితే కెసిఆర్ అసెంబ్లీ సమావేశాలకు హాజరవుతారా లేదా అంటూ గత కొన్నాళ్లుగా రాజకీయ వర్గాల్లో జరుగుతున్న వేళ, సోమవారం మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అసెంబ్లీకి వచ్చారు. కేవలం కొద్దిసేపు మాత్రమే ఉండి వెళ్లిపోయారు. ఆయనకు బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు పెద్ద ఎత్తున స్వాగతం పలికారు. సోమవారం ఎట్టకేలకు శాసనసభలో వచ్చి కూర్చున్నారు. సభలోకి వచ్చిన కొద్ది నిమిషాలకే బయటకు వెళ్లిపోయారు. అయితే, ఆయన చర్య గులాబీ శ్రేణుల్లో ఎక్కడలేని ఉత్సాహాన్ని నింపింది. వెంటనే ఇలా వచ్చి అలా వెళ్లిపోయిన కేసీఆర్ తిరిగి కొత్త సంవత్సరం రెండో రోజు నుంచి జరిగే సమావేశాలకు వస్తారా? లేదా? అనే కొత్త చర్చ రాజకీయ వర్గాల్లో, సామాజిక మాధ్యమాల్లో మొదలైంది. కేసీఆర్ తప్పకుండా సభకు వస్తారని, పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు, కృష్ణా జలాల అంశంపై మాట్లాడతారని బీఆర్ఎస్ శ్రేణులు గట్టిగా నమ్ముతున్నాయి. ఎందుకంటే కెసిఆర్ వస్తారని, మాట్లాడుతారని గతకొంత కాలంగా హరీష్ రావు, కెటిఆర్‌ఉ చెబుతూ వచ్చారు. సోమవారం కేసీఆర్ శాసనసభకు రావడం ఖరారు కావడంతో అసెంబ్లీ ప్రాంగణంలో ఉదయమే పార్టీ ఎమ్మెల్యేలు ఆయనకు స్వాగతం పలికేందుకు వేచి ఉన్నారు. దాంతో అక్కడంతా హడావుడి కనిపించింది. బీఆర్ఎస్ ముఖ్య నేతలు కేటీఆర్, హరీశ్‌రావు, తదితరులు కేసీఆర్‌కు స్వాగతం పలికారు. ఆయన మొదట అసెంబ్లీ లాబీలో తనకు కేటాయించిన ప్రతిపక్ష నేత ఛాంబర్‌లోకి వెళ్లారు. అక్కడే సభకు సంబంధించిన హాజరు నమోదు పత్రంలో సంతకం చేశారు. తర్వాత అసెంబ్లీ హాల్లోకి వెళ్లి కూర్చున్నారు. కొద్ది నిమిషాల్లోనే తన నివాసానికి బయలుదేరి వెళ్లారు.ప్రస్తుత అసెంబ్లీ సమావేశాల్లో పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు, కృష్ణా జలాల అంశంపై చర్చ జరుపుదామని, కేసీఆర్ సభకు రావాలంటూ ఈ మధ్యకాలంలో అధికార పార్టీ నేతలు సవాల్ విసురుతున్నారు. ఈ నేపథ్యంలోనే జనవరి రెండు లేదా మూడో తేదీన కేసీఆర్ శాసనసభకు వస్తారని బీఆర్ఎస్ వర్గాలు తెలిపాయి. అసెంబ్లీలో చర్చించే అంశాలపై స్పష్టత వచ్చాక, చర్చించే అంశాలను బట్టి కేసీఆర్ పాల్గొనే అవకాశం ఉంటుందని తెలుస్తోంది. కృష్ణా జలాల్లో తెలంగాణ వాటా, గత ప్రభుత్వాల ప్రతిపాదనలు, బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక తీసుకున్న నిర్ణయాలపై కేసీఆర్ మాట్లాడతారని సమాచారం. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు విషయంలో కాంగ్రెస్ సర్కార్ అనుసరిస్తున్న వైఖరి వల్ల రెండు జిల్లాల రైతులకు ఎలాంటి నష్టం జరగనుందో కేసీఆర్ ప్రస్తావిస్తారని పార్టీ శ్రేణులు చెబుతున్నాయి. అసెంబ్లీ సమావేశాల తర్వాత ఇదే అంశంపై క్షేత్రస్థాయి కార్యాచరణ సిద్ధం చేసి, ప్రజల్లోకి వెళ్తారని అంటున్నారు. రెండు అంశాలపై అసెంబ్లీ వేదికగా ఏం చెప్పాలి? ఇప్పటివరకు ఎదురైన ఇబ్బందులు, భవిష్యత్‌లో ఏర్పడే ప్రమాదాలు వంటి వాటిపై కేసీఆర్ సంబంధిత నిపుణులతో చర్చలు జరుపుతూ సన్నద్ధం అవుతున్నారని బీఆర్ఎస్ సీనియర్ నేత ఒకరు తెలిపారు. అయితే విపక్షనేతగా ఈ రెండేళ్ల కాలంలో అసెంబ్లీలో కెసిఆర్ ఎక్కడా కనిపించలేదు. కేవలం సంతకం పెట్టి వెళ్లిపోయారు. కనీసం ఇప్పుడైనా రాకుటే ఇక బిఆర్ఎస్‌పై ప్రజల్లో నమ్మకం కూడా కానరాదు.

## బంగ్లా చొరబాట్లను ప్రోత్సహిస్తున్న మమత

**ఏఎం న్యూస్, కోల్‌కతా,డిసెంబర్30:**
భారత్ బంగ్లా సరిహద్దుల్లో కంచె నిర్మాణానికి మమతా సర్కార్ అడ్డం పడుతోందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా మండిపడ్డారు. పశ్చిమ బెంగాల్‌లో భాజపా నిర్వహించిన విలేకరుల సమావేశంలో పాల్గొన్న కేంద్రమంత్రి అమిత్ షా మాట్లాడుతూ.. మమతా బెనర్జీ నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వంపై మండిపడ్డారు. ఎన్నికల ప్రయోజనం కోసం టీఎంసీ పార్టీ బంగ్లాదేశీయుల చొరబాట్లను ప్రోత్సహిస్తోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అవసరమైన భూమిని ఇవ్వకపోవడం వల్లే భారత్-బంగ్లాదేశ్ సరిహద్దుల్లో కేంద్రం కంచె వేయలేక పోతోందని ఆరోపించారు. సరిహద్దుల్లో చొరబాట్లు కేవలం బెంగాల్‌కు సంబంధించిన సమస్య మాత్రమే కాదని.. మొత్తం దేశానికి సంబంధించిన సమస్యని అన్నారు. వీటివల్ల మన సంస్కృతీ సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు కనుమరుగవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. 2026 ఎన్నికల్లో రాష్ట్రంలో భాజపానే అధికారంలోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. తాము ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన వెంటనే సరిహద్దుల వద్ద చొరబాట్లను ఆపుతామని.. అక్రమ వలసదారులను బెంగాల్ నుంచి తరిమి కొడతామని హామీ ఇచ్చారు. హింసాత్మక రాజకీయాలను సృష్టించడంలో వామపక్షాలను టీఎంసీ అధిగమించిందని అమిత్‌షా న్నారు. మమత పాలనలో రాష్ట్రంలో హింస, అవినీతి రాజ్యమేలాయని..ఆమె అవినీతి వల్లే 15 ఏళ్లుగా బెంగాల్ అభివృద్ధి కుంటుపడిందని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం అందించే పథకాలు కూడా ఇక్కడి ప్రజలకు అందకుండా టీఎంసీ పార్టీ అడ్డుపడుతోందని ఆరోపించారు. ఆ పార్టీకి తగిన గుణపాఠం చెప్పాలంటే భాజపాను గెలిపించాలని ప్రజలను కోరారు. తాము అధికారంలోకి వస్తే బెంగాల్‌లో పరిశ్రమలు ఏర్పాటు చేసి, ఉద్యోగాలు కల్పిస్తామని..రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తామని హామీ ఇచ్చారు.

## విజయవాడ రహదారిపై కన్నేయండి

**ఏఎం న్యూస్, హైదరాబాద్,డిసెంబర్30:**
సంక్రాంతి నేపథ్యంలో జాతీయ రహదారులపై ట్రాఫిక్ రద్దీ నివారణకు చర్యలు తీసుకోవాలని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అధికారులకు సూచించారు. ఏటా సంక్రాంతి ముందు ఈ రహదారిపై వాహనాల రద్దీ వల్ల ముందు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ మేరకు చేపట్టాల్సిన చర్యలపై మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సమీక్ష నిర్వహించారు. గతంలో ఎదురైన అనుభవాల దృష్ట్యా వాహనదారులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. సీఎం రేవంత్‌రెడ్డి కూడా ఈ అంశంపై దృష్టి పెట్టారని చెప్పారు. హైదరాబాద్-విజయవాడ హైవేపై జనవరి 8 నుంచి వాహనాల రద్దీ ఎక్కువగా ఉంటుంది. రోజుకు సుమారు లక్ష వాహనాలు ఆ మార్గంలో వెళ్తాయి. అన్ని విభాగాల అధికారులు అప్రమత్తంగా ఉండాలి. బుధవారం తూప్రాన్‌పేట్, అబ్దుల్లాపూర్‌మెట్ ప్రాంతాల్లో క్షేత్రస్థాయిలో పర్యటిస్తా. ప్రధానంగా ఎల్బీనగర్, వనస్థలిపురం, హయత్‌నగర్, అబ్దుల్లాపూర్‌మెట్ ప్రాంతాల్లో వేలాది వాహనాల రద్దీ ఏర్పడుతుంది. ఈ ప్రాంతాల్లో ఎట్టిపరిస్థితుల్లోనూ ట్రాఫిక్‌జామ్ కావడానికి వీల్లేదు. పండగ రద్దీ ఉన్నన్ని రోజులూ రోడ్లు మూసేయొద్దు. భారీ యంత్రాలతో పనులు చేపట్టవద్దు. అత్యవసరమైనవి అయితే ట్రాఫిక్ తక్కువగా ఉండే రాత్రి వేళల్లో మాత్రమే చేయాలి. రోడ్లపై మట్టి, నిర్మాణ సామగ్రి, యంత్రాలను పూర్తిగా తొలగించాలి. రోడ్డు పనులు జరుగుతున్న ప్రతి చోటా పగలు, రాత్రి స్పష్టంగా కనిపించేలా ట్రాఫిక్ బోర్డులు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలి. హై-విజిబిలిటీ కోన్లు, బారికేడ్లు ఏర్పాటు చేసి పనులు జరిగే ప్రాంతం, ట్రాఫిక్ వెళ్లే దారి స్పష్టంగా చూపాలి. ఎక్కడా ట్రాఫిక్‌కు అయోమయం కలిగించేలా ఏర్పాట్లు ఉండకూడదు. రద్దీ ఎక్కువగా ఉండే జంక్షన్లు, టోల్ ప్లాజాలు, కీలక ప్రాంతాల్లో అదనపు ట్రాఫిక్ పోలీసులను మోహరించాలి. ట్రాఫిక్ మళ్లింపులు, నియంత్రణ అంశాల్లో స్థానిక ట్రాఫిక్ పోలీసులతో నిరంతరం సమన్వయం చేసుకోవాలి. అన్ని సంబంధిత శాఖలు పోలీసుల సూచనలను తప్పనిసరిగా అమలు చేయాలి. అన్ని రహదారి ఘటనలను ప్రత్యేక ఇన్సిడెంట్ మేనేజ్‌మెంట్ కంట్రోల్ రూమ్ నుంచి నిరంతరం పర్యవేక్షించాలి. టోల్ ఎ÷-లాజాల వద్ద వాహనాలు ఆగకుండా వెళ్లేలా అదనపు బృందాలను ఏర్పాటు చేయాలని మంత్రి ఆదేశించారు.

## తెలంగాణలో అదుపులో శాంతిభద్రతలు

(మొదటిపేజీ తరువాయి)



144 కేసుల్లో 154 మందికి శిక్షలు ఖరారు అయ్యాయని.. అందులో ముగ్గురికి మరణ శిక్ష, 48 మందికి యావజ్జీవ కారాగార శిక్ష పడ్డాయని డీజీపీ పేర్కొన్నారు. డ్రగ్స్ కట్టడి కోసం ఈ ఏడాది ఈగల్ టీమ్‌ను సీఎం రేవంత్ రెడ్డి లాంచ్ చేశారన్నారు. ఈ ఏడాది 1.20 లక్షల సెల్ ఫోన్లు ట్రేస్ చేయడంలో దేశంలో తెలంగాణ మొదటి స్థానంలో ఉందని చెప్పుకొచ్చారు. పాస్‌పోర్ట్ వెరిఫికేషన్‌లో దేశంలో తెలంగాణ రెండో స్థానంలో ఉందని వెల్లడించారు. తెలంగాణలో 509 మంది నక్సల్స్ లొంగిపోయారని.. వారిలో 481 మంది ఛత్తీస్‌గఢ్, 21 మంది తెలంగాణ, ఒకరు మహారాష్ట్ర, ఒకరు ఏపీ నక్సల్స్ ఉన్నారన్నారు. నాలుగు నేషనల్ లోక్ అదాలత్, 1 స్పెషల్ అదాలత్ నిర్వహించమన్నారు. 7 లక్షల కేసులు లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించామని చెప్పారు. పోలీస్ శాఖను హైకోర్టు అభినందించిందని వెల్లడించారు. మూడు అంతర్జాతీయ ఈవెంట్స్ సక్సస్ ఫుల్‌గా నిర్వహించుకున్నామని తెలిపారు. ట్రావెల్ సేఫ్ పేరుతో సీఐడీ నూతన యాప్ తీసుకొచ్చిందని.. మహిళలు, జర్నీ చేసే వారికి ఈ యాప్ చాలా ఉపయోగపడుతుందని సూచించారు. టూరిస్ట్ పోలీసులను ఈ ఏడాది లాంచ్ చేశామన్నారు. 80 మంది నియమించి.. టూరిస్ట్ ప్లేస్‌లో పోలీసులు ఎలా పని చేయాలనే దానిపై ట్రైనింగ్ ఇచ్చామని తెలిపారు. ప్రైవేటు సంస్థల్లో మహిళల కోసం కమిటీలు ఏర్పాటు చేశామని.. పోష్ యాక్ట్‌ను తీసుకొచ్చామన్నారు. తెలంగాణలో ఈ ఏడాది ఫిల్మ్ ఫెస్టివల్ ఏర్పాటు చేయబోతున్నామని.. ఇందులో 18 నుంచి 35 ఏళ్ళు లోపు ఉన్న వారు హాజరవుతారని తెలిపారు. టీజీ ఆర్టీసీ డ్రైవర్లను ఈ ఏడాది పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డ్ ద్వారా పరీక్ష నిర్వహించామన్నారు. నయీమ్ కేసు సీఐడీ విచారణలో ఉందన్నారు. నయీమ్ కేసులో సీజ్ అయిన ల్యాండ్స్, చాలా మంది అమ్మాలని ప్రయత్నం చేశారని తెలిపారు. నయీమ్ లాండ్స్‌పై హైకోర్టు స్పష్టమైన ఆదేశాలు ఉన్నాయని చెప్పారు. ఆ ల్యాండ్ ఎవరూ కొనవద్దని, అమ్మవద్దని ఆదేశాలు ఉన్నట్లు డీజీపీ శివధర్ రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణలో డ్రగ్స్ కేసులు భారీగా పెరిగాయని అన్నారు. గత ఏడాదితో పోలిస్తే 30 శాతం డ్రగ్స్ కేసులు పెరిగినట్లు చెప్పారు. వేరే రాష్ట్రాల్లో్ ఉన్న నిందితులను ఈగల్ టీమ్ పట్టుకొస్తోందన్నారు. ఈగల్ టీమ్ ఈ ఏడాది రూ.173 కోట్ల డ్రగ్స్ సీజ్ చేసిందని అన్నారు. నమ్మక ద్రోహం కేసులు తెలంగాణలో 23 శాతం పెరిగాయన్నారు. ఐపీసీ సెక్షన్ కింద కేసులు 7.83 పెరిగాయని.. అలాగే మహిళలపై దాడులు కేసులు 2.90 ? పెరిగాయని అన్నారు. 248 మంది మహిళల హత్యలకు గురయ్యారని తెలిపారు. రేప్ కేసులు 13 తగ్గిందని, కిడ్నాప్‌లు 10? , వేధింపులు కేసులు 9? తగ్గాయని అన్నారు. సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఈ ఏడాది 23 రికవరీ చేసిందని... రూ. 246 కోట్లు రికవరీ అయినట్లు తెలిపారు. 25,500 మంది బాధితులకు రూ.159 కోట్లు రీ ఫండ్ చేసినట్లు డిజిపి తెలిపారు.

## జలదోపిడీ జరుగుతున్న చలనం రాదా

**హైదరాబాద్,డిసెంబరు 30 :**
ఉద్యమ ద్రోహి, జలదోపిడి ద్రోహి అంటూ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపైమాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. అసలు తెలంగాణకు ద్రోహి రేవంత్‌రెడ్డినే అని వ్యాఖ్యలు చేశారు. మంగళవారం తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడుతూ..ఏపీ నిర్మిస్తోన్న గోదావరి - బనకచర్ల ప్రాజెక్ట్‌కు సీడబ్ల్యూసీ అనుమతి వచ్చిందని ప్రస్తావించారు. తెలంగాణ రాష్ట్ర అభిప్రాయం లేకుండా సీడబ్ల్యూసీ ఎలా అనుమతి ఇస్తోందని ప్రశ్నల వర్షం కురిపించారు. గోదావరి బనకచర్ల ప్రాజెక్టును నిర్మిస్తే తెలంగాణ రాష్ట్రానికి తీవ్ర అన్యాయం జరుగుతోందని చెప్పుకొచ్చారు. ఇంత జరుగుతుంటే కాంగ్రెస్ ప్రభుత్వం మొద్దు నిద్ర పోతుందని ఆక్షేపించారు హరీశ్‌రావు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అసెంబ్లీలో ప్రతిసారి బీఆర్ఎస్ నాయకులను విమర్శించడమే సరిపోతోందని విమర్శించారు. నీటి వాటా విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిద్ర పోతుందా.. నిద్ర పోతున్నట్లు నటిస్తుందా అర్థం కావడం లేదని ఎద్దేవా చేశారు. తాను ఎటువంటి ఫేక్ రాజకీయాలు చేయడం లేదని స్పష్టం చేశారు. తెలంగాణతో ఉన్న అనుబంధంతోనే తాను ఇలా మాట్లాడుతున్నానని చెప్పుకొచ్చారు హరీశ్‌రావు. తెలంగాణ జలదోపిడికి సూత్రదారి ఆదిత్య నాథ్ దాస్ అని ఆరోపణలు చేశారు. తెలంగాణ ద్రోహి ఆయనేనని ఆక్షేపించారు. ఆదిత్య నాథ్ దాస్‌ను రేవంత్‌రెడ్డి సర్కార్ వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు. బనకచర్ల ప్రాజెక్టుకు సీడబ్ల్యూసీ అనుమతి ఇచ్చేందుకు కేంద్ర బీజేపీ ప్రభుత్వానికి ఎంత ధైర్యమని నిలదీశారు. బనకచర్ల ప్రాజెక్టుకు వ్యతిరేకంగా అసెంబ్లీలో తీర్మానం చేయాలని డిమాండ్ చేశారు. అసెంబ్లీలో తీర్మానం చేస్తే తాము సంపూర్ణ మద్దతు ఇస్తామని స్పష్టం చేశారు. గోదావరి బనకచర్ల ప్రాజెక్టుపై సీడబ్ల్యూసీ అనుమతి రద్దు చేయాలని ఢిల్లీలో ధర్నా చేద్దామని హరీశ్‌రావు సూచించారు.

### సమస్యలకు నిలయంగా మారిన

# సనత్ నగర్ నియోజకవర్గం : మర్రి శశిధర్ రెడ్డి

- నిధులు కేటాయించకుండ సవతి ప్రేమ చూపిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం
- సనత్ నగర్ నియోజకవర్గాన్ని గాలికి వదిలేసిన ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస యాదవ్

ఏ ఎం న్యూస్ /హైదరాబాద్ :



సనత్ నగర్ నియోజకవర్గం సమస్యలకు నిలయంగా మారిందని మాజీ మంత్రి, బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు మరి శశిధర్ రెడ్డి విమర్శించారు. మంగళవారం బన్సీలాల్ పేట్ డివిజన్ పద్మారావు నగర్ పరిసర ప్రాంతాల్లో మర్రి శశిధర్ రెడ్డి పార్టీ పార్టీ నాయకులతో కలిసి పర్యటించారు. గాంధీ ఆసుపత్రి వెనుక భాగం రోడ్డులో గత కొన్ని నెలలుగా డ్రైనేజీ లీకేజీ సమస్యతో సతమతమవుతున్న స్థానిక ప్రజలు ఇటీవల మర్రి శశిధర్ రెడ్డి దృష్టికి తీసుకురాగ స్పందించిన ఆయన స్థానిక బిజెపి శ్రేణులతో కలిసి పద్మారావు నగర్ ప్రధాన రహదారి లో వున్న కె ఎఫ్ సి మాల్ ముందు నుండి గాంధీ ఆసుపత్రి వెనుక భాగంలో పొంగి పొర్లుతున్న మురుగు నిటిని శశిధర్ రెడ్డి పరిశీలించారు. అక్కడ నుండి జల మండలి అధికారులకు ఫోన్ చేసి నిరంత రాయంగా పొంగి పొర్లుతున్న ఈ మురుగునీటి సమస్యపై నిలదీసారు. వెంటనే సమస్య పరిష్కారం కోసం చర్యలు తీసు కోకపోతే జల మండలి కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమాలు చేపడతామని సమస్యను ఉన్నతాధికారులు మరియు ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళతామని హెచ్చరించారు. ఈ సందర్భంగా శశిధర్ రెడ్డి మాట్లా డుతూ స్థానిక శాసనసభ్యులు తలసాని శ్రీనివాస్ యాదవ్ సనత్ నగర్ నియోజకవర్గం సమస్యలను గాలికి వదిలి వేసి మరోసారి టికెట్ రాదనే భయంతో బిఆర్ఎస్ భవన్‌లో కూర్చుని నిత్యం కేటీఆర్ భజన చేస్తున్నాడని, కాంగ్రెస్ ప్రభుత్వం సనత్ నగర్ నియోజకవర్గ సంక్షేమ, అభివృద్ధి కోసం నిధులను కేటాయించ కుండా సవతి ప్రేమ చూపిస్తున్నదని ఎద్దేవా చేసారు. ఈ కార్యక్ర మములో డివిజన్ అధ్యక్షులు రామంచ మహేష్, జిల్లా కార్యదర్శి సత్యనారాయణ గౌడ్, సీనియర్ బిజెపి నాయకులు కె. యం. కృష్ణ, అంగ ముత్తు శ్రీనివాస్, గుంటి సత్యనారాయణ, యన్. చంద్ర పాల్ రెడ్డి, రాజీవ్ దేశ్ పాండే, యం. అనిత, గుండు రఘు రాం, నైనిష్ శ్రీకాంత్ చారి, బి. వికాస్, కె. నరేష్, పిట్ల శ్రీనివాస్, పార్శి పరమేశ్, బొజ్జ నర్సింగ్ రావు తదితరులు పాల్గొన్నారు.




### నా అన్వేషణ యూట్యూబర్ పై

## లాలగూడా పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు..

ఏ ఎం న్యూస్ ఓయూ:



నా అన్వేషణ యూట్యూబర్ పై లాలగూడా పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన ఉమెన్ సేఫ్టీ ఎన్జీవో డైరెక్టర్ నాగమణి. ఇండియాను, రామాయణంలోని సీతమ్మను, భారతంలోని ద్రౌపతి ని కించపరిచేలా వీడియోలు చేస్తున్న నా అన్వేషణ యూట్యూబర్ పై లాలగూడా పోలీస్ స్టేషన్లో ఉమెన్ సేఫ్టీ ఎన్జీవో డైరెక్టర్ నాగమణి ఫిర్యాదు చేశారు. విదేశాల్లో ఉంటున్న ఆ యూట్యూబర్ తన వీడియోల ద్వారా భారతదేశ ప్రజలను, హిందూ ధర్మ సనాతన వాదుల మనోభావాలను దెబ్బతీసేలా వ్యవహరిస్తున్నారని ఆరోపిస్తున్నారు. ప్రవచనాలు చెబుతున్న చాగంటి గరికపాటి లాంటి వారి వ్యక్తులను సైతం అవమానించేలా మాట్లాడడాన్ని ఖండించారు. ఇలాంటి వాళ్లను వదిలేస్తే రానున్న రోజుల్లో విదేశాలతో కలిసి భారతదేశంపై కుట్రలు చేసే ప్రమాదం పొంచి ఉందని ఈ సందర్భంగా ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఆ వ్యక్తి ఏ దేశంలో ఉన్న ప్రభుత్వము, పోలీస్ డిపార్ట్మెంట్ ఇండియాకు తీసుకువచ్చి చట్టపరంగా కఠినంగా శిక్షించాలని పోలీసులను కోరారు.

## ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

ఏ ఎం న్యూస్ / హైదరాబాద్:



జనహిత సేవా ట్రస్ట్ మరియు ఫాస్టినా ఫౌండేషన్ సంయుక్తంగా, కిమ్స్ హాస్పిటల్ సహకారంతో మంగళవారం హైదరాబాద్ చాదర్‌ఘాట్‌లోని మూసా నగర్ కమ్యూనిటీ హాల్‌లో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ వైద్య శిబిరాన్ని ఫాస్టినా ఫౌండేషన్ జాతీయ చైర్‌పర్సన్ డా. కాకుమాను లౌర్దు జ్యోతి ప్రారంభించారు. ఈ శిబిరంలో కిమ్స్ హాస్పిటల్‌కు చెందిన సాధారణ వైద్యులు, ప్రసూతి, గైనకాలజీ, ఆర్థోపెడిక్, పీడియాట్రిక్ విభాగాల వైద్యులు మొత్తం 205 మంది రోగులను పరీక్షించి, వారికి అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేశారు. శిబిరానికి వచ్చిన ప్రతి ఒక్కరికీ రక్తపోటు, షుగర్ పరీక్షలు నిర్వహించారు. మహిళల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టితో భారత్ వికాస్ పరిషత్ సహకారంతో 90 మంది మహిళలకు రక్తంలో హీమోగ్లోబిన్ పరీక్షలు నిర్వహించగా, రక్తహీనత ఉన్న వారికి ఐరన్ మరియు ఫోలిక్ యాసిడ్ మాత్రలు అందజేశారు. అలాగే ఫిజియోథెరపిస్ట్ ఎం. శ్రీనివాస్ శరీర నొప్పులతో బాధపడుతున్న రోగులకు ఉపశమన వ్యాయామాలను ప్రదర్శించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఫాస్టినా ఫౌండేషన్ డైరెక్టర్ పి. జగదీశ్ కుమార్, ఫైనాన్స్ డైరెక్టర్ డా. చ. కలా, అలాగే హేల్ టాటా మణి చారిటబుల్ ట్రస్ట్ వాలంటీర్లు పాల్గొని శిబిరాన్ని విజయవంతంగా నిర్వహించారు. పేదలు, అవసరమైన వారికి ప్రాథమిక వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా ఇటువంటి ఉచిత వైద్య శిబిరాలను భవిష్యత్తులో కూడా కొనసాగిస్తామని నిర్వాహకులు తెలిపారు.

## చిలకలగూడలో ఘనంగా వైకుంఠ ఏకాదశి

### శ్రీ సాయిబాబా సమేత శ్రీ బాల ఆంజనేయ స్వామి ఆలయంలో ఉత్తర ద్వార దర్శనం 2026 నూతన సంవత్సర టెంపుల్ క్యాలెండర్ ఆవిష్కరణ, అయ్యప్ప స్వాములకు ఇరుముడి బ్లాంకెట్లు పంపిణీ

ఏ ఎం న్యూస్ / హైదరాబాద్ :





వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని సికింద్రాబాద్ చిలకలగూడలోని శ్రీ సాయిబాబా సమేత శ్రీబాల ఆంజనేయ స్వామి ఆలయంలో భక్తిశ్రద్ధలతో స్వామివారి ఉత్తర ద్వార దర్శనం కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులకు ఎంతో పుణ్యప్రదమైన ఉత్తర ద్వార దర్శనాన్ని ఆలయ కమిటీ ఏర్పాటు చేయగా, ఉదయం నుంచే భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వామి వారి దర్శనం చేసుకున్నారు. ఈ పర్వదినాన ఆలయ చైర్మన్ శ్రీనాగులూరి సాయి బాబా చేతుల మీదుగా 2026 నూతన సంవత్సర టెంపుల్ క్యాలెండర్‌ను ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆలయ కార్యక్రమాలు, పూజా విధానాలు, పండుగల వివరాలతో రూపొందించిన క్యాలెండర్ భక్తులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని కమిటీ సభ్యులు తెలిపారు. అదేవిధంగా శబరిమల యాత్రకు సిద్ధమవుతున్న అయ్యప్ప స్వాములకు ఇరుముడి బ్లాంకెట్లు పంపిణీ చేయడం జరిగింది. ఇది సేవా భావనకు నిదర్శనమని భక్తులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, అయ్యప్ప స్వాములు, స్థానిక భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని వైకుంఠ ఏకాదశి వేడుకలను భక్తి భావంతో విజయవంతం చేశారు. ఆలయం ఆధ్యాత్మిక వాతావరణంతో కళకళలాడింది.

### ఉత్తర ద్వార దర్శనం చేసుకోవడం ద్వారా

# ఎంతో పుణ్యం లభిస్తుంది: తలసాని శ్రీనివాస్ యాదవ్

- నామాలగుండులో అంగరంగ వైభవంగా వైకుంఠ ఏకాదశి వేడుకలు
- తరలివచ్చిన భక్తులు, పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసిన పోలీసులు
- అలరించిన విద్యార్థుల వేషధారణ, నృత్యాలు

ఏ ఎం న్యూస్ / హైదరాబాద్ :



వైకుంఠ ఏకాదశి పర్వదినాన శ్రీ వెంకటేశ్వర స్వామి ని ఉత్తర ద్వారం గుండా దర్శించుకోవడం వలన ఎంతో పుణ్యం లభిస్తుందని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. మంగళవారం వైకుంఠ ఏకాదశి ని పురస్కరించుకుని సికింద్రాబాద్ లోని నామాల గుండు లో గల శ్రీ కల్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని సందర్శించి స్వామి వారిని ఉత్తర ద్వారం గుండా దర్శించుకొని ప్రత్యేక పూజలలో పాల్గొన్నారు. పూజల అనంతరం ఆలయ చైర్మన్ నోముల ప్రకాష్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ను సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ స్వామి దర్శనం కోసం వేకువజాము నుండే ఆలయాల వద్ద భక్తులు పెద్ద సంఖ్యలో బారులు తీరి ఉన్నారని పేర్కొన్నారు. తిరుపతి లోని కలియుగ ప్రత్యక్ష దైవం వెంకటేశ్వర స్వామి ని దర్శించుకోలేకపోతున్న భక్తులకు ఇక్కడే దర్శనం చేసుకునే విధంగా ఏర్పాట్లు చేసిన చైర్మన్ నోముల ప్రకాష్, ఇతర కమిటీ సభ్యులను ఆయన అభినందించారు. వివిధ వేషధారణ లతో విద్యార్థులు ఆకట్టుకున్నారు. ఎమ్మెల్యే వెంట కార్పొరేటర్ సామల హేమ, లష్కర్ జిల్లా సాధన సమితి అధ్యక్షుడు గుర్రం పవన్ కుమార్ గౌడ్, ప్రధాన కార్యదర్శి సాదం బాలరాజ్ యాదవ్, నాయకులు శైలేందర్, కరాటే రాజు, బాలాజీ రాజేష్, బాబురావు, మల్లిఖార్జున్ తదితరులు ఉన్నారు.



### కుటుంబ సమేతంగా స్వామివారిని

## దర్శనం చేసుకున్న జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే..

ఏ ఎం న్యూస్, జూబ్లీహిల్స్ :



వైకుంఠ ఏకాదశి సందర్భంగా తెలంగాణ రాష్ట్రం బిబి నగర్ పరిధిలోని స్వర్ణగిరి యాదాద్రి తిరుమల దేవస్థానం లోని శ్రీ శ్రీ శ్రీ వెంకటేశ్వర స్వామి ని మంగళవారం కుటుంబ సమేతంగా దర్శనం చేసుకున్నారు జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే వి. నవీన్ యాదవ్. వైకుంఠ ఏకాదశి సందర్భంగా శ్రీ శ్రీ శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో స్వామివారి ఉత్తర ద్వార దర్శనం చేసుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గోపికృష్ణ మానేపల్లి ఆలయ ట్రస్ట్ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే వి.నవీన్‌యాదవ్‌కి స్వాగతం పలికి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా స్వామివారి ఆశీస్సులు జూబ్లీహిల్స్ నియోజకవర్గ ప్రజలపైన సమాజం పైన అందరి భక్తులపైన పుష్కలంగా ఎల్లప్పుడూ ఉండాలని కోరుకున్నారు అనంతరం ఆలయ అర్చకులు ఆశీర్వాదనాలు అందించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## అన్నప్రసాద కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్ సిఎన్ రెడ్డి

ఏ ఎం న్యూస్, జూబ్లీహిల్స్ :



జూబ్లీహిల్స్ నియోజకవర్గం రహమత్ నగర్ డివిజన్ ఇంద్ర నగర్ (జంగయ్య బస్తి) అయ్యప్ప స్వామి దేవాలయంలో మంగళవారం ఎత్తరి అంతయ్య గురుస్వామి (ఆలయ కమిటీ సభ్యులు) ఏర్పాటు చేసిన అయ్యప్ప అభిషేకం, అన్నదానం కార్యక్రమంలో పూజా నిర్వాహకుల ఆహ్వానం మేరకు పాల్గొని స్వామివారి ప్రసాదాన్ని స్వీకరించారు జూబ్లీహిల్స్ నియోజకవర్గం రహమత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ సి.ఎన్. రెడ్డి. ఈ కార్యక్రమంలో వడ్డెర సంఘం లక్షసాధన అధ్యక్షులు సత్యనారాయణ తో పాటు అయ్యప్ప స్వామి భక్తులు,డివిజన్ నాయకులు పాల్గొన్నారు.

### బి.రాజేష్ యాదవ్ నిర్వహించిన పిజెఆర్ వర్ధంతి

## వేడుకల్లో పాల్గొన్న జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే

ఏ ఎం న్యూస్, జూబ్లీహిల్స్ :



దివంగత మాజీ ఎమ్మెల్యే పి. జనార్దన్ రెడ్డి (పిజెఆర్) 18 వ వర్ధంతి సందర్భంగా జూబ్లీహిల్స్ నియోజకవర్గం యూసఫ్ గూడా డివిజన్ పరిధిలోని ఎల్.ఎన్.నగర్‌లో యాదవ సంఘం అధ్యక్షుడు, అందరినీ కలుపుకొని పోయి మనసున్న మంచి మనిషి బి.రాజేష్ యాదవ్( టెంట్ హౌస్ రాజు గా పిలవబడి ) పీ. జే.ఆర్. వర్ధంతి వేడుకలను కృష్ణానగర్ పోచమ్మ టెంపుల్ నుండి గణపతి కాంప్లెక్స్ వెళ్లే దారిలో ఉన్న వారి నివాసం ముందు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బి రాజేష్ యాదవ్ ఆహ్వాన మేరకు జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఎమ్మెల్యే వి.నవీన్ యాదవ్ ముఖ్య అతిథి గా పాల్గొని పీజేఆర్ చిత్రపటానికి పూలు వేసి ఘన నివాళులు అర్పించారు ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలవేసి ఆమె దేశానికి చేసిన సేవలను గుర్తుచేసుకున్నారు. ఈకార్యక్రమానికి యూసఫ్ గూడ మాజీ కార్పొరేటర్ సంజయ్ గౌడ్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ స్థాయి నాయకులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మహిళలు, కార్యకర్తలు, పీజేఆర్ అభిమానులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వి.నవీన్ యాదవ్ మాట్లాడుతూ పిజేఆర్ గురుంచి ఎంత చెప్పినా తక్కువేనని అన్నారు. మాస్ లీడర్‌గా పేద ప్రజల గుండెల్లో పేరు ఉన్న గొప్ప వ్యక్తి పీజేఆర్ అని అన్నారు రాజేష్ యాదవ్ మాట్లాడుతూ నేను ఆహ్వానించగానే ఈ కార్యక్ర మానికి వచ్చిన జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే వి.నవీన్ యాదవ్‌కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నాను అన్నారు.

## అడ్డుకట్ట వేసేది ఎవరు అంటున్న శ్రీ కృష్ణానగర్ స్థానికులు

ఏ ఎం న్యూస్, జూబ్లీహిల్స్ :



తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్ జూబ్లీహిల్స్ నియోజకవర్గం యూసఫ్ గూడ డివిజన్ పరిధిలోని కృష్ణా నగర్ మెయిన్ రోడ్ లో పిల్లర్ నంబర్ 1545 జాకీ షోరూమ్ ఎదురుగా ఉన్న రోడ్ లో మంజీరా మీరు లీకేజై వృధాగా పోతున్నది. ఈ సమస్య ఈరోజు కాని సమస్య రోజు సమస్య. ఈ సమస్యను సంబంధిత వాటర్ వర్క్స్ అధికారులు( శివరాజ్ అండ్ డ్రైనేజ్ సంబంధిత శాఖ) పట్టించుకోని ఈ సమస్యకు పరిష్కారం చూపాలని కోరుతున్నారు కృష్ణానగర్ స్థానికులు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి చెప్పినట్లు టోల్ ఫ్రీ నెంబర్ కి పిర్యాదు (కచ్చితంగా సమాచారం) రాగానే అధికారులు వెంటనే స్పందించాలని కోరుతున్న రోజే ఈ రోడ్‌లో వృధాగా నీరు పోతున్న దృశ్యం ఎ ఎం న్యూస్ రిపోర్టర్ కి కనబడింది. శ్రీకృష్ణ నగర్ స్థానికులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అయిన గంగరాజు సిద్దన్న ఎ ఏం న్యూస్ రిపోర్టర్ తో మాట్లాడుతూ ఈ సమస్యకు అధికారులు స్పందించి త్వరలోనే పరిష్కారం చూపాలని కోరుతున్నారు. ఏది ఏమైనా ఇటువంటి సమస్యలు ఉత్పన్నమైనప్పుడు అడ్డుకట్ట వేసేది ఎవరు అంటున్నారు స్థానికులు.

### శ్రీనగర్ కాలనీ ఆలయంలో

## ఉత్తర ద్వారా గుండా దర్శనం చేసుకున్న భక్తులు

ఏ ఎం న్యూస్, జూబ్లీహిల్స్ :






శ్రీ మహావిష్ణువు వైకుంఠ ఏకాదశి రోజు మూడు కోట్ల దేవతలకు భక్తులకు ఉత్తర ద్వారంలో దర్శనమిస్తాడు కాబట్టి ఈ ఏకాదశి కీ ముక్కోటి ఏకాదశి అనే పేరు వచ్చింది. మంగళవారం వైష్ణవాలయలో ఉత్తర ద్వార దర్శనాలు విశేషంగా కొనసాగుతాయి అదే సాంప్రదాయాన్ని కొనసాగిస్తూ జూబ్లీహిల్స్ నియోజకవర్గం శ్రీనగర్ కాలనీ లో ఉన్న వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రతి సంవత్సరం జరిగే ఉత్తర ద్వార దర్శనం ఈ సంవత్సరం (2025)కూడా భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేశారు ఆలయ ఈవో. ఉదయాన్నే సాంప్రదాయ బద్ధంగా ఆలయ కమిటీ సభ్యులందరూ ప్రధాన అర్చకుల పూజలు అందుకొని ఉత్తర ద్వారం గుండా సాంప్రదాయ దుస్తులతో వెళ్లి స్వామివారి దర్శనం చేసుకున్నారు. ఈ ఉత్తర ద్వారా దర్శనం గుండా భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి స్వామివారి దర్శనం చేసుకొని ఆశీస్సులు పొందారు. క్యూ లైన్లు ఏర్పాటుచేసి తిరుపతి తిరుమల తరహాలో సేవ అనే కార్యక్రమం ద్వారా వాలంటీర్లు ను నియమించి భక్తులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా విజయం కావడంలో సఫలమయ్యారు ఆలయ చైర్మన్. వెంకటేశ్వర స్వామి దర్శనం చేసుకోవడానికి ఉత్తర ద్వారం గుండా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనడం జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఎ ఎం న్యూస్ జూబ్లీహిల్స్ రిపోర్టర్‌కి కనబడింది.

# చిరంజీవి కామెడీ టైమింగ్‌ను చూస్తారు



## 'మన శంకరవరప్రసాద్ గారు' పై అనిల్ రావిపూడి


ఈ సంక్రాంతికి రానున్న 'మన శంకరవరప్రసాద్ గారు' ఆడియన్స్‌ను కచ్చితంగా అలరిస్తాడని దర్శకుడు అనిల్ రావిపూడి భరోసాగా ఉన్నారు. ఆయన దర్శకత్వంలో చిరంజీవి హీరోగా తెరకెక్కుతోన్న చిత్రమిది. జనవరి 12న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. దీని ప్రచారంలో భాగంగా మూడో పాటను రిలీజ్ చేయనున్నారు. గుంటూరులో ఈ సాంగ్ లాంచ్ ఈవెంట్ జరగనుంది. ఈసందర్భంగా ఏర్పాటుచేసిన ప్రెస్‌మీట్‌లో అనిల్ ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. చిరంజీవిలో ఉన్న కామెడీ టైమింగ్ మరోసారి తెరపై చూస్తారు. ఆయన ఈ చిత్రం కోసం ఎంతో శ్రమపడి లుక్ మార్చుకున్నారు. చూసినవారంతా చరణ్‌కు తమ్ముడా అని అడుగుతున్నారు. ఈ సినిమాకు ఆయన లుక్ అలా రావడం నా అదృష్టం. ఇండస్ట్రీకి చిరంజీవి, వెంకటేశ్, బాలకృష్ణ, నాగార్జున నాలుగు మూలస్తంభాలు. వీరిలో ఏ ఇద్దరు కలిసి నటించినా అది గొప్పగా ఉంటుంది. 'మన శంకరవరప్రసాద్ గారు'లో వెంకటేశ్, చిరంజీవి కలిసి సందడి చేస్తారు' అని చెప్పారు. సంక్రాంతి అంటేనే సినిమాల పండగ. ఈసారి 'రాజాసాబ్'తో సందడి మొదలవుతుంది. దానికోసం నేను కూడా ఎదురుచూస్తున్నా. వాళ్లు ప్రారంభించిన పండగ సందడిని మేం కొనసాగిస్తాం. సినిమాను ఆదరించాలా, లేదా అనేది ప్రేక్షకుల చేతుల్లోనే ఉంటుంది. రివ్యూలు వ్యక్తిగత అభిప్రాయాలు మాత్రమే. వాళ్లను నేను ఎప్పుడూ తప్పు పట్టను. ప్రేక్షకులను అలరించడమే నా లక్ష్యం. తెలుగు చలనచిత్ర పరిశ్రమలో ఇప్పుడు ఫ్యాన్ వార్‌లు సాధారణం అయ్యాయి. ఏ హీరో సినిమా విడుదలైనా అవి జరుగుతూనే ఉంటాయి. అందుకే ట్రోల్ చేస్తుంటారు. వాటికి మనం స్పందించకుండా ఉంటే బాగుంటుంది. ఒకప్పుడు మనం అందరి చిత్రాలను ఆదరించాం. ఇప్పుడు పరిస్థితులు మారిపోయాయి. సోషల్ మీడియా వాడకం ఎక్కువయ్యాక ఈ ట్రోలింగ్ ఎక్కువైంది. పెద్ద హీరోల తర్వాతే మేము' అని అనడం ప్రభాస్ గొప్పతనానికి నిదర్శనం. అలా ఆలోచిస్తారు కాబట్టే ఆయన ఈరోజు పాన్ ఇండియా స్టార్‌గా ఎదిగారు. మేమందరం 'రాజాసాబ్'ను సెలబ్రేట్ చేసుకోవడానికి సిద్ధంగా ఉన్నాం.




# రాజాసాబ్ పెద్ద మనసు

## రిద్దికి చీర బహుకరించిన ప్రభాస్

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ హీరోగా, రిద్ధి కుమార్ హీరోయిన్‌గా తెరకెక్కుతున్న తాజా చిత్రం 'ది రాజా సాబ్' పై భారీ అంచనాలు నెలకొన్న విషయం తెలిసిందే. వచ్చే ఏడాది సంక్రాంతి కానుకగా జనవరి 9న ఈ సినిమా గ్రాండ్‌గా విడుదలకు సిద్ధమవుతోంది. ఇప్పటికే రిలీజ్ అయిన పోస్టర్లు, అప్‌డేట్స్ అభిమానుల్లో ఉత్సాహాన్ని పెంచుతున్నాయి. ఈ క్రమంలో రీసెంట్‌గా హైదరాబాద్‌లో జరిగిన 'ది రాజా సాబ్' ప్రీ రిలీజ్ ఈవెంట్లో హీరోయిన్ రిద్ధి కుమార్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. కో హీరోయిన్లు మాళవిక మోహనన్, నిధి అగర్వాల్‌తో కలిసి సందడి చేసిన రిద్ధి, వేదికపై మాట్లాడుతూ తాను కట్టుకున్న చీరను ప్రభాస్ గిఫ్ట్‌గా ఇచ్చారని చెప్పడంతో ఒక్కసారిగా హాల్ మొత్తం ఈలలు, చప్పట్లతో మార్మోగిపోయింది. ఈ విషయం సోషల్ మీడియాలో వేగంగా వైరల్ కావడంతో నెటిజన్లు తెగ చర్చించుకున్నారు. 'ప్రభాస్ భోజనాలే కాదు? చీరలు కూడా గిఫ్ట్ ఇస్తారా?', 'రిద్ధి అంత స్పెషల్ ఏంటి?' అంటూ సరదా కామెంట్లు పెట్టారు. ఈ నేపథ్యంలో తాజాగా ఓ ఇంటర్వ్యూలో రిద్ధి కుమార్ ఆ చీర వెనుక ఉన్న కథను వివరించారు. రిద్ధి మాట్లాడుతూ? దీపావళి తర్వాత 'రాజా సాబ్' సెట్స్‌లో ఫస్ట్ టైమ్ అడుగుపెట్టాను. అది అక్టోబర్ 23. అదే రోజు ప్రభాస్ గారి బర్త్ డే. ఆయన అక్కడే ఉన్నారు. నేను ఆయనకు గిఫ్ట్ ఇవ్వాలని అనుకున్నాను. రెండు రోజుల తర్వాత దీపావళి పార్టీ జరిగింది. ఆ సమయంలో మారుతి సర్ 'ప్రభాస్ మీతో మాట్లాడతారు' అన్నారు. అలా తొలిసారి ఆయనతో ఫోన్‌లో మాట్లాడాను' అని తెలిపారు. ఆ కాల్ సమయంలో నేను ముంబైలో ఉన్నాను. బర్త్‌డే గిఫ్ట్ ఇవ్వాలనుకుంటున్నానని చెప్పాను. ఆయన ఓకే అన్నారు. అదే సమయంలో నాకు కూడా దీపావళి గిఫ్ట్ ఉందని చెప్పారు. సెట్స్‌కు వెళ్లేటప్పుడు నేను కర్ణుడి కథ ఆధారంగా శివాజీ సావంత్ రాసిన 'మృత్యుంజయ్' పుస్తకాన్ని గిఫ్ట్‌గా తీసుకెళ్లాను అని రిద్ధి వెల్లడించారు. కర్ణుడి నేచర్, ప్రభాస్ గారి నేచర్ చాలా సిమిలర్‌గా అనిపిస్తాయి. ప్రభాస్ అంటే రాజులాంటి వ్యక్తి. నేను బుక్ ఇచ్చినప్పుడు ఆయన




సర్ప్రైజ్ అయ్యారు. ఆ తర్వాత 'కల్కి' సినిమా చూసినప్పుడు ఆ సింక్ నాకు ఇంకా బాగా అర్థమైంది. ఆ తర్వాత ప్రభాస్ గారు నాకు చీర గిఫ్ట్ ఇచ్చారు. అది చాలా లవ్లీగా ఉంది. మూడేళ్ల పాటు దాచిపెట్టుకున్నాను. ఇప్పుడు 'రాజా సాబ్' ప్రీ రిలీజ్ ఈవెంట్‌కు అదే చీర కట్టుకున్నాను' అని చెప్పుకొచ్చారు. అయితే రిద్ధి కుమార్ ? ప్రభాస్ ఫ్రెండ్‌షిప్ ఇప్పటిది కాదు. ఇప్పటికే 'రాధేశ్యామ్' సినిమాలో కలిసి నటించిన ఈ జంట, ఇప్పుడు 'ది రాజా సాబ్' లో మరోసారి స్క్రీన్ షేర్ చేసుకుంటున్నారు.

# రోజూ వ్యాయామమే ఫిట్‌నెస్ రహస్యం

## వందో సినిమాపై నాగ్ ప్రత్యేక దృష్టి

టాలీవుడ్‌లో ఎంతోమంది హీరోలు ఉన్నప్పటికీ గ్రీకువీరుడు, మన్మథుడు, కింగ్ అనగానే గుర్తొచ్చేది మాత్రం నాగార్జునే. 66 ఏళ్ల వయసులోనూ ఫిట్‌గా కనిపిస్తూ యంగ్ హీరోలకు పోటీనిస్తుంటారు. తాజాగా ఆయన ఓ ఆంగ్ల మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో తన ఫిట్‌నెస్ సీక్రెట్ పంచుకున్నారు. తాను ఎప్పుడూ కడుపు మాడ్చుకొని డైటింగ్ చేయలేదు. వేళకు తింటాను. దానితో పాటు రోజూ కచ్చితంగా ఉదయం వ్యాయామం చేస్తాను. ఇప్పటికి 45 ఏళ్లుగా నేను జిమ్ చేస్తున్నాను. ఏరోజూ కూడా మిస్ అవలేదు. ఎప్పుడైనా ఆరోగ్యం బాలేక.. వెళ్లలేని పరిస్థితుల్లో ఉంటే తప్ప మిగతా రోజుల్లో కచ్చితంగా జిమ్‌కు వెళ్తా. అన్నిటికంటే ముఖ్యంగా నేను ఏ విషయాన్నైనా పాజిటివ్‌గా తీసుకుంటాను. ఎలాంటి సమస్య అయినా నన్ను నేను నిరుత్సాహపరుచుకోను అని చెప్పారు. ఇక 2025 గురించి నాగార్జున మాట్లాడుతూ తాను ఈ ఏడాది ఎంతో ఆనందంగా ఉన్నట్లు తెలిపారు. కెరీర్ పరంగానే కాకుండా పర్సనల్‌గానూ చాలా సంతోషంగా ఉన్నానన్నారు. ఇంతకుమించి తానేం కోరుకోవడం లేదన్నారు. ఈ సంవత్సరం అఖిల్ వివాహ బంధంలోకి అడుగుపెట్టారని.. అలాగే నాగచైతన్య- శోభిత ఒక్కటై ఏడాది పూర్తయిందన్నారు. వాళ్లను చూస్తుంటే ఎంతో ఆనందంగా ఉందన్నారు. నాగార్జున కెరీర్ విషయానికొస్తే.. ఈ ఏడాదిలో ఆయన రెండు సినిమాల్లో కనిపించి ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. లోకేశ్ కనగరాజ్ దర్శకత్వంలో వచ్చిన 'కూలీ'లో ఆయన నటించిన సైమన్ పాత్రకు మంచి ఆదరణ సొంతమైంది. అలాగే కుబేరలో మాజీ సీబీఐ అధికారి దీపక్‌తేజ్‌గా కనిపించి మెప్పించారు. ప్రస్తుతం తన 100వ సినిమా పనుల్లో నాగార్జున బిజీగా ఉన్నారు. అక్కినేని నాగేశ్వరరావు వారసుడిగా ఇండస్ట్రీలోకి అడుగుపెట్టిన నాగార్జున, ఆ తర్వాత తనకంటూ ప్రత్యేకమైన శైలితో స్టార్ హీరోగా ఎదిగారు. రొమాంటిక్ హీరోగా, ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా, యాక్షన్, మాస్, భక్తిరస చిత్రాల వరకు అన్ని జానర్లలో నటిస్తూ ప్రేక్షకుల మనసులు గెలుచుకున్నారు. దశాబ్దాల కెరీర్‌లో ఎన్నో విజయాలను తన ఖాతాలో వేసుకున్న నాగ్ ఇప్పుడు తన కెరీర్‌లో అత్యంత కీలకమైన 100వ సినిమాతో బిజీగా ఉన్నారు. 'నా సామిరంగ' సినిమా తర్వాత వెంటనే 100వ సినిమా మొదలుపెట్టాల్సి ఉన్నా, ఇది మైలురాయి చిత్రం కావడంతో నాగార్జున ప్రత్యేక శ్రద్ధ తీసుకుని కాస్త ఆలస్యం చేశారు. అయితే ఈ గ్యాప్‌లో ఆయన ఖాళీగా మాత్రం లేరు. ఇతర హీరోల సినిమాల్లో కీలక పాత్రలు, విలన్ రోల్స్ చేయడంతో పాటు బిగ్ బాస్ లాంటి షోలతో కూడా ఆడియన్స్‌కు ఎప్పటి కప్పుడు దగ్గరగానే ఉన్నారు. ఇప్పుడు 100వ సినిమా విషయంలో పూర్తిగా ఎలాన్‌తో ముందుకు వెళ్తున్నారు. ఈ మైలురాయి చిత్రానికి కోలీవుడ్ దర్శకుడు రా. కార్తీక్ దర్శకత్వం వహిస్తున్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శరవేగంగా కొనసాగుతోంది. 'కింగ్ 100' అనే వర్కింగ్ టైటిల్‌తో తెరకెక్కు తున్న ఈ సినిమా నెక్స్ట్ షెడ్యూల్ కేరళలో జరగనున్నట్లు సమాచారం.



mana cinemalu


# బ్యాటిల్ ఆఫ్ గల్వాన్ మూవీపై చైనా అక్కసు




బాలీవుడ్ అగ్ర నటుడు సల్మాన్‌ఖాన్ ప్రధాన పాత్రలో నటిస్తోన్న చిత్రం 'బ్యాటిల్ ఆఫ్ గల్వాన్'. ఇటీవల సల్మాన్ పుట్టినరోజును పురస్కరించుకుని ఈ సినిమా టీజర్‌ను విడుదల చేయగా.. ప్రపంచవ్యాప్తంగా విశేష ఆదరణ లభించింది. తెలంగాణకు చెందిన కర్నల్ బిక్కుమళ్ల సంతోష్‌బాబుతో పాటు 20 మంది మన సైనికులు వీరమరణం పొందారు. ఇదే ఈ కథకు మూలంగా తెలుస్తోంది. అయితే, దీనిపై తాజాగా చైనా అధికారిక మీడియా 'గ్లోబల్ టైమ్స్' అక్కసు వెళ్లగక్కింది. చైనాపై వ్యతిరేకతను రెచ్చగొట్టేందుకు చరిత్రను వక్రీకరిస్తున్నారంటూ నోరుపారేసుకుంది. ఈ మేరకు తమ సంపాదకీయంలో భారత సినిమాపై తీవ్ర ఆరోపణలు చేసింది. ఈ చిత్రం జాతీయవాద మెలోడ్రామా అని చైనా ఆరోపించింది. గల్వాన్‌లో ఘర్షణలకు భారత బలగాలే కారణమంటూ తమ దేశాన్ని సమర్థించుకునే ప్రయత్నం చేసింది. భారత దళాలు అక్రమంగా తమ భూభాగంలోకి చొరబడి.. చైనా సైనికులపై దాడి చేశాయంటూ అసత్యాలు వ్లలెవేసింది. తమ దేశానికి చెడ్డపేరు తెచ్చేందుకు భారత్ వాస్తవాలను వక్రీకరించి అంతర్జాతీయ సమాజాన్ని తప్పుదోవ పట్టించిందంటూ బూటకపు వ్యాఖ్యలు చేసింది. చైనా సార్వభౌమ భూభాగాన్ని రక్షించుకోవాలనే మా సైన్యం దృఢ సంకల్పాన్ని ఈ చిత్రం కదిలించలేదు అంటూ చైనా సైనిక నిపుణుడు సాంగ్ జాంగ్‌పింగ్ వ్యాఖ్యలను ఈ కథనంలో గ్లోబల్ టైమ్స్ ప్రస్తావించింది. ఐదేళ్ల క్రితం 2020 జూన్‌లో భారత్-చైనా సరిహద్దుల్లోని గల్వాన్ ప్రాంతంలో ఇరు దేశాల సైనికుల మధ్య భీకర ఘర్షణలు చోటుచేసుకున్న సంగతి తెలిసిందే. భారత జవాన్లపై చైనా సైన్యం మెరుపుదాడికి దిగడంతో మన దళాలు ప్రతిదాడి చేశాయి. ఈ వీరోచిత పోరాటంలో తెలంగాణకు చెందిన కర్నల్ బిక్కుమళ్ల సంతోష్‌బాబుతో పాటు 20 మంది మన సైనికులు వీరమరణం పొందారు. చైనా వైపు కూడా ప్రాణనష్టం ఉన్నప్పటికీ.. దానిపై బీజింగ్ స్పష్టతనివ్వలేదు. ఈ ఘర్షణలను ఆధారంగా చేసుకునే 'బ్యాటిల్ ఆఫ్ గల్వాన్' సినిమా తెరకెక్కుతోంది. ఇందులో సల్మాన్ ఖాన్.. కర్నల్ సంతోష్‌బాబుగా నటిస్తున్నట్లు సమాచారం. ఈ సినిమాకు అపూర్వ లఖియా దర్శకత్వం వహిస్తున్నారు. చిత్రాంగద సింగ్ కథానాయిక. చావుకి భయపడడం ఎందుకు? అది అనివార్యం', 'సైనికులారా గుర్తుంచుకోండి.. మీకు గాయమైతే దాన్ని పతకంలా భావించండి. మృత్యువు ఎదురైతే వందనం చేసి 'ఈరోజు కాదు.. బహుశా మరోసారి' అని చెప్పండి అంటూ టీజర్‌లో సల్మాన్ చెప్పిన సంభాషణలు ఆకట్టుకున్నాయి.

## సిద్దూ జొన్నలగడ్డతో

# నాగవంశీ మరో మూవీ




టాలీవుడ్‌లో వరుస విజయాలతో దూసుకుపోతున్న సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, స్టార్ బాయ్ సిద్ధు జొన్నలగడ్డతో మరో క్రేజీ ప్రాజెక్ట్‌ను పట్టాలెక్కించింది. వీరి కాంబినేషన్‌లో 'ప్రొడక్షన్ నెం. 40'గా రాబోతున్న ఈ సినిమాకు సంబంధించి అధికారిక ప్రకటన వెలువడింది. 'డీజే టిల్లు', 'టిల్లు స్క్వేర్' వంటి బ్లాక్ బస్టర్ల తర్వాత నిర్మాత సూర్యదేవర నాగవంశీ, సిద్ధు జొన్నలగడ్డ కలిసి పని చేస్తున్న సినిమా కావడంతో ఈ హ్యాట్రిక్ కాంబోపై ప్రేక్షకులు మరియు ట్రేడ్ వర్గాల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. 'ఏజెంట్ సాయి శ్రీనివాస ఆత్రేయ' చిత్రంతో తన ప్రతిభను నిరూపించుకున్న స్వరూప్ ఆర్ ఎస్ జే ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. ఆయన మార్క్ స్క్రీన్ ప్లేకి, సిద్ధు ఎనర్జీ తోడైతే సినిమా సరికొత్తగా ఉంటుందని విశ్లేషకులు భావిస్తున్నారు. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ మరియు ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ బ్యానర్స్ పై అత్యంత ప్రతిష్టాత్మకంగా ఈ సినిమా రూపొందుతోంది. త్వరలోనే ఈ సినిమా టైటిల్ మరియు ఇతర నటీనటుల వివరాలను వెల్లడించనున్నారు. సిద్ధు ప్రస్తుతం వరుస సినిమాలతో బిజీగా ఉన్నప్పటికీ, ఈ ప్రాజెక్ట్ కంటెంట్ చాలా వైవిధ్యంగా ఉండబోతోందని సమాచారం.